

# కరీంనగర్‌లో గ్రాండ్ ప్రాపర్టీ షో రేపే

- అన్ని నిర్మాణ సంస్థలను ఒకే వేదికపైకి తెస్తున్న 'నమస్తేతెలంగాణ'
- కొనుగోలుదారులకు మంచి అవకాశం
- రెండు రోజుల పాటు కొనసాగింపు
- 8న ఉదయం పది గంటలకు ప్రారంభం

ఇల్లు కట్టాలనుకుంటున్నారా..
అపార్ట్‌మెంట్, విల్లా కొనాలనుకుంటున్నారా..?
ల్యాండ్‌పై ఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నారా..?
హౌసింగ్ లోన్ కోసం ప్రయత్నిస్తున్నారా..?
వీటికోసం వివిధ ప్రాంతాల్లో తిరుగుతున్నారా?
అయినా మీకు ఎక్కడా పూర్తి సమాచారం అందడం లేదా?
**అయితే మీ కోసమే 'నమస్తే తెలంగాణ' ఓ వేదికను ఏర్పాటు చేస్తున్నది. ఈ నెల 8, 9 తేదీల్లో కరీంనగర్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నది. రండి.. మరెందుకాలస్యం!**

కరీంనగర్ కార్పొరేషన్, మార్చి 6 : కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని రాజరాజేశ్వర కల్యాణ మండపంలో 'నమస్తే తెలంగాణ' రెండు రోజుల పాటు ప్రాపర్టీ షో నిర్వహించనున్నది. ఈ నెల 8న ఉదయం 10 గంటలకు ప్రారంభమై.. 9న సాయంత్రం ఏడు గంటలతో ముగియనున్నది. ఔత్సాహిక కొనుగోలుదారులకు ఎంట్రీ ఉచితం. ఈ ప్రాపర్టీ షోకు సంబంధించిన మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్ల (9182777571, 9182777572)ను సంప్రదించవచ్చు. ప్రముఖ నిర్మాణ సంస్థలు, ప్రధాన బ్యాంకులకు చెందిన సంస్థలు ఈ ప్రాపర్టీ షోలో పాల్గొంటాయి. వినియోగదారులకు పూర్తి సమాచారం అందిస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఇల్లు, ఆస్తులు కొనాలనుకునే ప్రతి ఒక్కరికీ ఇది ఒక చక్కని వేదికగా పనిచేస్తుంది.



## ఫుట్‌బోర్డు ప్రయాణం.. ప్రాణాలతో చెలగాటం

కోనరావుపేట, మార్చి 6 : ఆర్టీసీ బస్సులు మహిళా ప్రయాణికులతో రద్దీగా ఉంటున్నాయి. ఉచితం కావడంతో కిక్కిరిసి పోతున్నాయి. బస్సుల్లో కెపాసిటీకి మించి ఎక్కుతుండడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారుతున్నది. కొందరు ఇలా ఫుట్‌పాత్ పైనే నిల్చుండి ప్రయాణించాల్సి వస్తున్నది. కోనరావుపేట మండలం మరిమడ్ల నుంచి వేములవాడకు వెళ్లే బస్సులో మహిళలు ఇలా వెళ్తుండగా 'నమస్తే' క్లిక్ మనిపించింది.

## కోరుట్ల మున్సిపల్ కమిషనర్ సస్పెన్షన్

కోరుట్ల రూరల్, మార్చి 6 : జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతిని సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంతోపాటు ఇటీవల ఇంటింటా సర్వే చేసిన సిబ్బందికి వేతనాలు చెల్లించకపోవడం వంటి కారణాలతో ఆయనను సస్పెండ్ చేశా రు. కాగా కోరుట్ల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న వొదెల రామకృష్ణను ఇన్‌చార్జి కమిషనర్‌గా నియమించా రు. బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్రీయ విద్యాలయం పిలుస్తోంది..

- ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం
- నేటి నుంచి 21 దాకా అవకాశం

తిమ్మాపూర్, మార్చి6: అల్గునూర్‌లోని కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వామన్‌రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలవాటిక3 (యూకేజీ) తో పాటు ఒకటో తరగతిలో ప్రవేశానికి ఈ నెల 7 నుంచి 21లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బాలవాటికలో ప్రవేశం పొందాలంటే ఏప్రిల్ ఒకటి 2025 నాటికి ఐదేండ్లు నిండి ఏడేండ్లలోపు వయస్సు ఉండాలని, ఫస్ట్ క్లాస్‌లో ప్రవేశానికి ఆరేండ్ల నుంచి 8 ఏండ్ల వయస్సు ఉండాలని సూచించారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఫస్ట్‌క్లాస్ కోసం htpps:// kvsonlineadmission.kvs.gov.in వెబ్‌సైట్‌లో, బాలవాటిక కోసం htpps:// balavatika.kvs.gov.in సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. బాలవాటిక, ఒకటో తరగతుల్లో 40సీట్ల చొప్పున ఉన్నాయని, ప్రతి తరగతికి 10సీట్లు విద్యాహక్కు చట్టం ప్రకారం భర్తీ చేస్తామని చెప్పారు. మిగిలిన 30సీట్లు కేవీకే మార్గదర్శకాల్లో సూచించిన ప్రాధాన్యతల ప్రకారం భర్తీ చేస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, మాజీ సైనికోద్యోగుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులకు రెండో ప్రాధాన్యత, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మూడో ప్రాధాన్యత, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగుల పిల్లలకు నాలుగో ప్రాధాన్యత, మిగిలిన వారికి ఐదో ప్రాధాన్యత ప్రకారం ప్రవేశాలు ఉంటాయని వివరించారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే ముందు అభ్యర్థులు సూచనలు చూడాలని సూచించారు.



మేతకు వదిలిన వరి పంటను చూపుతున్న భూక్యా నాజం

## పదెకరాల పంట పశువులకు మేత

ఎల్లారెడ్డిపేట, మార్చి 6: గత ఏడేండ్ల నుంచి ఏ కరువూ లేకుండా పంటలు పండించి కుటుంబాన్ని పోషించుకుంటూ సంతోషంగా గడిపిన ఓ కౌలు రైతు తాను కౌలుకు తీసుకున్న పదెకరాల పొలం కండ్లముందే ఎండిపోతుంటే తల్లడిల్లిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఎల్లారెడ్డిపేట మండలంలోని దేవునిగుట్ట తండాకు చెందిన భూక్యా నాజం గొల్లపల్లి శివారులో 10 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని పండిస్తున్నాడు. ఎకరానికి పంటకు రూ.10 వేల చొప్పున కౌలుకు తీసుకుని రూ.2 లక్షలు అడ్వాన్సుగా చెల్లించాడు. ఇక పంట చేతికొస్తుందనుకునే క్రమంలో బోరులో నీళ్లు లేక పంట ఎండుతున్నది. పంటపై రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టి కండ్ల ముందు పంట ఎండిపోతుంటే చూడలేక పశువులను మేపుతున్న దయనీయ పరిస్థితి ఎదురైనది.



ఎండిపోయిన హన్మంతరావుకుంట



పోతారంలో ఎండిన వరిని మేస్తున్న పశువులు

# వట్టిపోయిన చెరువులు

**80 శాతం చెరువుల్లో నీళ్లు కరువు**

సారంగాపూర్ మండలం పోతారంలోని హన్మంతరావుకుంట కింద దాదాపు 70 ఎకరాలకు పైగా సాగు భూమి ఉన్నది. ముప్పై నలభై మంది రైతులు ఆ కుంట నుంచి వచ్చే నీటితో పంటలను పండించుకుంటూ వస్తున్నారు. సహజ సిద్ధంగా ఏర్పడిన హన్మంతరావుకుంటకు సారంగాపూర్ మండలంతో పాటు బీర్‌పూర్ మండలానికి సాగునీటిని ఇచ్చే ఎస్సారెస్పీ డిస్ట్రిబ్యూటరీ 53 నుంచి 1ఆర్ కాలువ ద్వారా నీటిని తరలించేందుకు ఏర్పాటు చేశారు. 1ఆర్ కాలువ రేచపల్లి, సారంగాపూర్, బట్టపల్లి, పోతారం గ్రామాలకు సాగునీటిని తీసుకెళ్తుండగా, ఇదే కాలువ ద్వారా హన్మంతరావుకుంటను నింపుతూ వచ్చారు. వానకాలంలో వర్షాలు వచ్చినప్పుడు ఈ కుంట జలకళను సంతరించుకునేది. 70 ఎకరాల పొలాలకు సాగునీరు ఇచ్చేది. ఫిబ్రవరి, మార్చిలో కుంట ఎండిపోతే డిస్ట్రిబ్యూటరీ 53 ద్వారా హన్మంతరావుకుంటను నింపి పంటలకు సాగునీరిచ్చేది. ఈ కుంటలో నీరుంటే, బట్టపల్లి, పోతారంతోపాటు పక్కనే ఉన్న నాయకపుగూడెం రైతులకు ఢోకా ఉండకపోయేది. నాయకపుగూడెం గ్రామంలో భూగర్భజలాలు సైతం వృద్ధి చెందేవి. దీంతో బోర్లపైన సైతం రైతులు సాగు చేసేవారు. అయితే ప్రస్తుతం హన్మంతరావుకుంట పూర్తిగా ఎండిపోయింది. ఈ పరిస్థితిని రైతులు నలభై ఎకరాలను బీడు పెట్టారు. కొద్ది మంది రైతులు మాత్రం బోర్లు, బావుల ద్వారానైనా పంట సాగు కాకపోతుందా అన్న నమ్మకంతో ఇరవై, ఇరవై ఐదు ఎకరాల్లో వరి పంట వేస్తే నిరాశే ఎదురైంది. కుంటలో చుక్క నీళ్లు లేకపోవడం, భూగర్భజలాలు పడిపోవడంతో పంటలు దెబ్బతిన్నాయి. దీంతో రైతులు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్నారు. ఒక్క హన్మంతరావుకుంటే కాదు, చాలా చెరువుల కింద పంటలు వేసిన రైతుల పరిస్థితి ఇలాగే ఉన్నది.

- నాడు మండువేసవిలో జలకళ
- ఎస్సారెస్పీ నీళ్లతో నింపిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం
- నేడు ఎండకాలం ఆరంభంలోనే వెలవెల
- సర్కారు ప్రణాళికలోపమే కారణం!
- జగిత్యాల జిల్లాలో అడుగంటిన 80శాతం చెరువులు
- ఆయకట్టులో బీళ్లుగా సాగు భూములు
- నీళ్లు లేక ఎండుతున్న పంటలు
- బిక్కసచ్చిపోతున్న రైతులు

**మొన్నటి వరకు నిండుగా నీళ్లతో జలకళను సంతరించుకొని ఊళ్లకు ప్రాణాలు ఊది, పంటలకు జీవం పోసిన చెరువులు.. మళ్లీ తన జలకళను కోల్పోయాయి. ఏడాదిన్నర కిందటి వరకు ఊరంతటికీ ఆదరువుగా.. బతుకుదెరువుగా నిలిచినా.. ప్రస్తుతం పాలకుల ప్రణాళికాలోపంతో వట్టిపోతున్నాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏడాదిలో రెండు మూడు సార్లు చెరువులను నింపినా.. ఇప్పుడా పరిస్థితి లేక ఎండకాలానికి ముందే నీటి చుక్క లేక వెలవెలబోతున్నాయి. జగిత్యాల జిల్లాలో దాదాపు 80 శాతం చెరువులు అడుగంటి పోయాయి. రెండేండ్ల క్రితం వరకు ఇదే మార్చిలో సైతం పొంగిపొర్లిన చెరువులు, నేడు జలకళ లేక కళావిహీనంగా మారాయి. పోయిన ఎండకాలం వరకు చెరువుల కింద యాభై వేలకు పైగా ఎకరాలు సాగయినా.. ఇప్పుడా పరిస్థితి లేక బీటలు వారి కరువు ఛాయలను తలపిస్తున్నాయి.**



చుక్కనీరు లేకుండా ఎండిపోయిన వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట చెరువు

జగిత్యాల, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : ఎస్సారెస్పీ పునర్జీవ పథకాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన తర్వాత జగిత్యాల జిల్లా చెరువులకు మహర్దశ పట్టింది. ఎస్సారెస్పీ ప్రధాన కాలువతోపాటు వరద కాలువకు సైతం తూములు పెట్టి మరీ చెరువులను నింపే ప్రక్రియను అప్పటి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టింది. దీంతో మండుటెండల్లో సైతం చెరువులు జళకళను సంతరించుకున్నాయి. 2023లో ఎస్సారెస్పీ పునర్జీవ పథకం కింద కాళేశ్వరం నీటితో మరీ చెరువులను నింపారు. అలాగే ఎల్లంపల్లి నుంచి నీటిని తెచ్చి కొడిమ్యాల, మల్యాల మండలాల్లో ఉన్న చెరువులను నింపుతూ వచ్చారు. చెరువులను నింపడంతో అన్ని గ్రామాల్లోనూ భూగర్భజలాలు సైతం పెరిగాయి. చెరువుల్లో పుష్కలంగా నీరుండడం, భూగర్భజలాలు పెరగడంతో పంటలు పుష్కలంగా పండుతూ వచ్చాయి. పది పదిహేనేండ్లు నీళ్లు లేక పడావు పెట్టిన భూములు సైతం వినియోగంలోకి వచ్చాయి. దాదాపు యాభై వేల ఎకరాలకు పై చిలుకు భూమి చెరువుల కిందనే సాగులోకి రాగా, ఎటు చూసినా పచ్చని పంటలు దర్శనమిచ్చాయి.

### జిల్లాలో 1125 చెరువులు

ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలో ఉన్న జగిత్యాల జిల్లాలో చెరువుల సంఖ్య సైతం అధికంగానే ఉంది. మొత్తం 1125 చెరువులతోపాటు 96 కుంటలు ఉండగా, మొత్తంగా 59,601 ఎకరాలు సాగవుతున్నది. వంద ఎకరాలకు పైగా సాగు విస్తీర్ణం కలిగి ఉన్న చెరువులు 166 ఉండగా, వీటి కింద 25,391.54 ఎకరాల భూమి సాగులో ఉన్నది. ఇక 100 ఎకరాలలోపు విస్తీర్ణం కలిగి ఉన్న చెరువులు 959 ఉండగా, వీటి కింద 33,451.91 ఎకరాల పారకం ఉన్నది. మరో 96 కుంటల కింద 754 ఎకరాల సాగుభూమి ఉన్నది. జిల్లాలో అధికంగా గొలుసుకట్టు చెరువులే ఉన్నాయి. వర్షం ఆధారంగా ఒక చెరువు నిండి ఒర్రెల ద్వారా మరో చెరువును నింపేవే అధికంగా ఉన్నాయి. అయితే ఎస్సారెస్పీ కాలువ, వరద కాలువ ద్వారా దాదాపు 800 చెరువులను, ఎల్లంపల్లి నీటి ద్వారా మరో 300 చెరువులు నింపడానికి అవకాశాలున్నాయి.

### కళ తప్పిన చెరువులు

ఈ యేడు వర్షపాతం సాధారణం కంటే అధికంగానే నమోదు కావడంతో చాలా చెరువులు ఆగస్టు, సెప్టెంబర్‌లోనే వందశాతం సామర్థ్యం సంతరించుకున్నాయి. అలాగే ఎస్సారెస్పీ క్యాచ్‌మెంట్ ఏరియాతో పాటు మహారాష్ట్రలోనూ పుష్కలంగా పడిన వానలతో ప్రాజెక్టు కళకళలాడింది. చెరువుల్లో పుష్కలంగా నీరు చేరడం, ఎస్సారెస్పీ ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం సంతరించుకోవడంతో వానకాలం పంటకు ఇబ్బందులు లేకుండా పోయాయి. అయితే పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చాయి. ఈ యేడాది ముందుగానే ఎండలు మండిపోతుండడంతో చెరువులు ఎండిపోతున్నాయి. జనవరి చివరి వారం వరకే జిల్లాలో దాదాపు 50 శాతం అడుగంటాయి. జిల్లాలో 1100కుపైగా చెరువులు ఉండగా, ప్రస్తుతం అధికారుల లెక్కల ప్రకారం కేవలం 100 నుంచి 110 చెరువుల్లోనే 80నుంచి 90శాతం నీటి సామర్థ్యం ఉన్నది. మిగిలిన చెరువుల్లో పది నుంచి ఇరవై శాతానికి మించి నీరు లేదు. చెరువుల్లో నీరు లేకపోవడంతో ఆయకట్టులో పంటలు ఎండిపోతున్నాయి. మరోవైపు భూగర్భజలాలు సైతం దిగిపోతున్నాయి. బోర్లు వేసినా నీళ్లు పడని పరిస్థితి ఉండగా, రైతులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు.

### ఆందోళనలో రైతులు

బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేసి చెరువులను నింపే ప్రక్రియను చేపట్టింది. ఏడాదిలో రెండు మూడు సార్లు ఎస్సారెస్పీ నీటిని వదిలి డిస్ట్రిబ్యూటరీల ద్వారా నింపుతూ వచ్చింది. అయితే ఈ యేడాది ఏ ఒక్క చెరువును ప్రాజెక్టు నీటితో నింపలేదని రైతులు చెబుతున్నారు. డిస్ట్రిబ్యూటరీలకు నీళ్లు వదిలిన సమయంలో చివరి వరకు వెళ్లిన తర్వాత మిగిలిన పరవాటి నీళ్లు కొన్ని చెరువులోకి చేరుకున్నాయే తప్పా, ప్రత్యేకంగా ఎక్కడ చెరువులను నింపలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టుల్లో నీళ్లున్నాయని, అయినా, చెరువులను ఎందుకు నింపలేదో అర్థం కావడం లేదని వాపోతున్నారు. చెరువులను నింపితే కొంత పంటనైనా కాపాడుకునే వాళ్లమని, భూగర్భజలాలు వృద్ధి చెంది బోర్లు, బావుల కింద కొంత పంట దక్కేదని, ప్రభుత్వం చెరువులను నింపకపోవడం వల్ల తీవ్ర నష్టం కలిగిందని ఆవేదన చెందుతున్నారు.

### యాభై ఎకరాలపైనే బీడు ఉంచినం



రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని కాంగ్రెస్ చెప్పిందే కానీ, ఏమీ చేయడం లేదు. పోతారం శివారులోని హన్మంతరావుకుంటకు నీళ్ల రాక కుంటకింద దాదాపు యాభై ఎకరాల పైనే బీడుగా ఉంచినం. ఎవరూ సాగునీటి గోసను పట్టించుకుంటలేరు. రోళ్లవాగు ప్రాజెక్ట్ నుంచి ప్రత్యేకంగా తూము, లేదా లిఫ్ట్ ఏర్పాటు చేస్తే పోతారం, బట్టపల్లి, సారంగాపూర్, రేచపల్లి గ్రామాలకు సాగునీటి ఇబ్బందులు తప్పుతయ్. పోయిన ప్రభుత్వంలో లిఫ్ట్ ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టిన్రు. కానీ, ప్రభుత్వం మారడంతో ఆ పనుల ఊసే లేదు. ప్రభుత్వం పట్టించుకోవాలి. పంటలు ఎండి పోకుండా చివరి వరకూ సాగునీరు అందేలా చూడాలి.

**- బియ్యాల రాంచందర్ రావు, రైతు, పోతారం (సారంగాపూర్‌మండలం)**

### నీళ్లు లేక రెండెకరాలు బీడు పెట్టిన



పోతారం గ్రామ శివారులోని హన్మంతరావు కుంటలోకి ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు రాలేదు. రెండు ఎకరాల పొలం చేయాడానికి నారు పోస్తే నీళ్లు లేక పూర్తిగా ఎండి పోయింది. చేసేది లేక రెండెకరాలు బీడు పెట్టిన. కాలువ ద్వారా నీళ్లు చివరి వరకు రాక కుంటకింద పంటలను కాపాడుకునేందుకు రైతులందరం అరిగోస పడుతున్నం. ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవాలె. మాకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలె.

**- పల్లపు లచ్చయ్య, రైతు, పోతారం (సారంగాపూర్ మండలం)**

### ఇరువై గుంటలు ఎండిపోయింది



నాకున్న ఇరువై గుంటల్లో వరి వేసిన. కానీ, ఏం ప్రయోజనం లేదు. సాగునీరు లేక పొలం మొత్తం ఎండిపోయింది. ఇప్పుడు ఎడ్లు మేస్తున్నయి. కాలువల ద్వారా వచ్చే నీళ్లు చెరువులు, కుంటల్లోకి వస్తలేవు. బావుల్లో నీరు అడుగంటింది. బావికింద సాగు చేస్తున్న పొలం మొత్తం ఎండిపోయింది. బావిలోసైతం నీళ్లు అడుగంటినయి. పంటలకు పెట్టిన పెట్టుబడి మొత్తం పోయింది. ప్రభుత్వమే ఆదుకోవాలి.

**- బద్ది లావణ్య, రైతు, నాయకపు గూడెం (సారంగాపూర్ మండలం)**


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ Telangana Today FOR LOCAL TO GLOBAL NEWS

ప్రవేశం ఉచితం




లక్షల మందిని చేరుకునే సలక్షణ వేదిక
అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న
కరీంనగర్ మహానగరం, పరిసర ప్రాంతాల్లో
అన్ని ప్రముఖ సంస్థల ప్రాపర్టీలు ఒకే వేదికపైన
మరియు తక్షణ రుణ సదుపాయం కొరకు
ప్రముఖ జాతీయ బ్యాంకులు కూడా
అదే వేదికపై అందుబాటులో ఉంటాయి.

8 & 9 మార్చి, 2025
వేదిక: శ్రీ రాజ రాజేశ్వర కళ్యాణ మండపం, కోర్టు చౌరస్తా, కరీంనగర్.

Digital Partner: S TV | TV Partner: T NEWS

In Association with :
Century | OSMANI ASSOCIATES / OSMANI CONSTRUCTIONS PVT LTD | VEKA Smart Window Solutions UPVC Windows and Doors Knr. Cell: 9505310000, 9000224322 | VAISHNAVI enhancing lifestyles | VYSHU Vision Securities SALES & SERVICE C.C. Camera's & all Security Solutions | Developers SWARAJ Builders
SONY SOLAR POWER | MAHA CEMENT BUILD IT STRONG | SAI SHRADDHA INFRA | SUGUNA DEVELOPERS | SV UPVC ROOFS | Bank of Baroda | KK ENTERPRISES | KDCCB

Booking Enquiry: 9182777571, 9182777022